జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 18 జూన్ 2026 పేజీలు : 14






2 లో..

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కళ్ళల్లో ఆనందం

ఎన్నికల కమీషన్

# రాజకీయ పార్టీలా మారింది...!

సర్ తో ఓట్ల అక్రమాలు జరిగకుండా

.. కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

- మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి



2 లో..

ప్రత్యేక ఓటర్ జాబితా సవరణకు రాజకీయ

# నాయకులు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 17(ప్రజాజ్యోతి):**

రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయవంతం అయ్యేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పారదర్శకంగా నిర్వహించేందుకు...మిగతా 2లో




## ప్రజా జ్యోతి వార్తకు స్పందన.....

**మోతె జూన్ 17( ప్రజా జ్యోతి ):**

మోతె మండల కేంద్రంలోని ముత్యాలమ్మ బజార్ తో పాటు, సిరికొండ గ్రామంలోని గత మూడు రోజుల కిందట కురిసిన వర్షానికి, ఈదరగాలకు గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఎక్కడికక్కడే విరిగిపోయినవి దాంతో విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో, మూడు రోజులుగా అంధకారంలో సిరికొండ, అనే కథనాన్ని ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురించగా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కొత్తగా నిర్మించిన స్తంభాలకు తీగలు లాగించి విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో గ్రామస్తులు ప్రజా సమస్యలను వెతికి బయటకి తీసే ప్రజా జ్యోతి దినపత్రికకు గ్రామస్తులు, ఆ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.



కార్యకర్త కోసం బైక్ పై

# వెళ్లిన ఎమ్మెల్యే...

- పార్థీవ దేహానికి జై వీర్ రెడ్డి ఘన నివాళి



2 లో..

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కళ్ళల్లో ఆనందం

హాలియా,జూన్17(ప్రజా జ్యోతి)

ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందని ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజహర్ అన్నారు.బుధవారం స్థానిక ఎనిమిదవ వార్డులో నూతన ఇందిరమ్మ ఇళ్లు కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత కరెంటు రూ.500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ లాంటి సంక్షేమ పథకాలు చేపడుతుందని పేర్కొన్నారు.చైర్మన్ చింతల చంద్రారెడ్డి సహకారంతో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.కార్యక్రమంలో రెండవ వార్డు కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు మాదిగ,ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, పొదిల కృష్ణ,షేక్ అన్వరుద్దీన్, ముత్యాల జానయ్య,కొమర వెంకన్న,పసుపులేటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ జాబితా సవరణకు రాజకీయ నాయకులు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు.జూన్ 18న బూత్ లెవెల్ అధికారులు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అధికారులకు క్షేత్రస్థాయి సన్నాహక శిక్షణ ఇస్తారని వివరించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ఓలు ప్రతి ఇంటికీ తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి వివరాలను సేకరిస్తారని తెలిపారు.2002 ఓటర్ల జాబితా ఆధారంగా కుటుంబ సభ్యుల వివరాలను ఇందులో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.జూలై 24 నుంచి 30వరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు ఉండేలా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపడతారన్నారు. ఓటర్ల ముసాయిదా జులై 31న జాబితా ప్రచురించి, అభ్యంతరాల స్వీకరణ అనంతరం అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేస్తారని అన్నారు.ఎవరైనా తప్పు సమాచారం ఇస్తే నేరుగా పేరు తొలగించకుండా, ముసాయిదా జాబితా తర్వాత నోటీసు ఇచ్చి, విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.వలస వెళ్లిన వారు, మరణించిన వారు, డూప్లికేట్ ఓటర్లను గుర్తించి జాబితా నుండి తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950 లోని సెక్షన్ 31 ప్రకారం ఓటర్ల జాబితాలో పేరు నమోదు కోసం ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం లేదా తప్పుడు డిక్లరేషన్ ఇస్తే ఒక సంవత్సరం జైలు శిక్ష, జరిమానా లేదా రెండు విధించే అవకాశం ఉందని తెలిపారు.ప్రస్తుత జాబితాలో పేరు లేని కొత్త ఓటర్లు తప్పనిసరిగా ఫామ్-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని వెల్లడించారు.ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మారిన వారు ఫామ్-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, జిల్లా రెవిన్యూ అధికారి డి.ప్రేమ్ రాజ్, వివిధ పార్టీల నాయకులు చకిలం రాజేశ్వరరావు, కరుణాకర్ రెడ్డి, సత్యనారాయణ,ఎండీ.అబిద్,కోట గోపి, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్ రాజకీయ పార్టీలా మారింది...!

## సర్ తో ఓట్ల అక్రమాలు జరిగకుండా .. కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

## – మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి





మిర్యాలగూడ, జూన్ 17,( ప్రజాజ్యోతి ):

ఎన్నికల కమీషన్ కూడా రాజకీయ పార్టీలా మారిపోయిందని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని టి ఎన్ ఆర్ గార్డెన్స్ లో బుధవారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఓటర్ జాబితా పరిశీలన (ఎస్ ఐ ఆర్), పార్టీ డిజిటల్ సభ్యత్వాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ లతో కలిసి హాజరైన జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం తీరుపై తీవ్ర ధ్వజమెత్తారు. ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ పేరుతో పూర్తి ఆధారాలున్నా 27లక్షల ఓట్ల తొలగింపు పై ఈ సీ స్పందించలేదన్నారు. బీహార్ బెంగాల్ తరహాలోనే తెలంగాణలోని ఓట్ల అక్రమాలు జరిగే ప్రమాదం ఉందని, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఓట్లు చోరీ కాకుండా కాపాడాలన్నారు. ఓటర్లను ఓటు వేయకుండా చేసి దొడ్డి దారిన మోడీ సర్కార్ ఈవీఎంల మాయతోనే గెలుస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉందని, బిఎల్వోల వద్దే ఉండి తొలగించిన ఓట్లు నమోదు చేయించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి ఓటు ముఖ్యమైనదేనని, కార్యకర్తలు ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ను నిరంతరం పర్యవేక్షిస్తూ ఒక్క ఓటు కూడా పక్కదారి పట్టకుండా చేపట్టాల్సిన అంశాలపై కూలంకషంగా వివరించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే బలమైన పునాదని, డిజిటల్ మెంబర్షిప్ ద్వారా ప్రతి ఒక్క కార్యకర్తను డిజిటల్ గా అనుసంధానం చేసి పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో రికార్డు స్థాయిని డిజిటల్ మెంబర్షిప్ పూర్తిచేసి, ఉమ్మడి జిల్లాలోని అగ్రగామిగా నిలపాలని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎండి మోసిన్ అలీ, యూసుఫ్, సిద్ధార్థ, చిట్టిబాబు నాయక్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున చారి, ఇలియాస్ ఖాన్, ఆంగోత్ హాథిరాం, కే వీర కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కోసం బైక్ పై వెళ్లిన ఎమ్మెల్యే...

## - పార్థీవ దేహానికి జై వీర్ రెడ్డి ఘన నివాళి



హాలియా,జూన్17(ప్రజా జ్యోతి)

పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే సామాన్య కార్యకర్తకు కష్టం వస్తే నేనున్నానంటూ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం అనుముల మండలం పరిధిలోని కోసల మర్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త భాస్కర్ గుండెపోటుతో ఆకాల మరణం చెందారనే వార్త తీవ్ర విషాదాన్ని నింపింది.సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే జైవీర్ ప్రోటోకాల్ ఆడంబరాలకు వెళ్లకుండా కార్యకర్తను చివరి చూపు చూసేందుకు బైక్ పై కొసలమర్రి గ్రామానికి చేరుకుని మృతుడి పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ కోసం భాస్కర్ చేసిన సేవలు మరువలేనివని,అనంతరం ప్రజల్లో ఉండే ఒక మంచి నాయకుడిని కోల్పోయామని అన్నారు. మృతుడు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు.కార్యక్రమంలో ఆయన వెంట అనుముల మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,గ్రామ సర్పంచ్ కట్ట రాకేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుందూరు రాజేందర్ రెడ్డి,గోనే నరేందర్ రావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి.. ఎస్పీ రుద్ర క్రాంతి కుమార్

**తుంగతుర్తి, జూన్ 17, (ప్రజా జ్యోతి):**



ఈనెల 20న జాతీయ లోక్అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పి రుద్ర క్రాంతి కుమార్ సూచించారు .బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... న్యాయస్థానాల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతూ సమయం, ధనం వృధా చేసుకునే కంటే.. పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకొని రాజీ మార్గమే రాజమార్గంగా మలుచుకోవాలని అన్నారు.కక్షిదారులకు నిజమైన రాజమార్గం త్వరితగతిన, అత్యంత సులభంగా, తక్కువ ఖర్చుతో చట్టబద్ధమైన న్యాయం అందించడమే లక్ష్యంగా జూన్ 20న నిర్వహించనున్న ఈ ఏడాది రెండవ జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు, కక్షిదారులు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ముఖ్యంగా ప్రామిసరీ నోటు కేసులు, భూమి వివాదాలు, కుటుంబ పరమైన కేసులు, భార్యాభర్తల తగాదాలు విడాకులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు. చిన్నచిన్న కేసులతో మాట పట్టింపులతో క్షణికావేశంతో కక్షలు పెంచుకొని కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని కోరారు.

# విద్యార్థినికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆర్థిక సాయం

**నాంపల్లి, జూన్ ,17(ప్రజా జ్యోతి):**



2024-2025లో ఇంటర్మీడియట్లో ప్రతిభ కనపరిచిన నాంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన విద్యార్థి కామిశెట్టి దివ్యశ్రీ కి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రూ.25 వేలు ఆర్థిక సాయం అందించారు.12వ తరగతిలో జిల్లా టాపర్ గా నిలిచి ఉన్నత విద్యకు సిద్ధమవుతున్న విద్యార్థినికి చెక్కును మండల కాంగ్రెస్ నాయకులచే బుధవారం అందజేశారు. దివ్యశ్రీ కి ఎల్లప్పుడూ మండల కాంగ్రెస్ కమిటీ తరపున సహాయ, సహకారాలు అందిస్తామని, దివ్యశ్రీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. అనంతరం దివ్యశ్రీ మాట్లాడుతూ నా ఆశయాలు సాధించుటకు కష్టపడతానని నాకు ప్రోత్సాహకరంగా వెన్నంటే ఉంటున్న శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డికి, మండల కాంగ్రెస్ నాయకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, నాంపల్లి పట్టణ ఉప సర్పంచ్ పానగంటి వెంకటయ్య గౌడ్, నాయకులు సుధాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి నాంపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు అబ్బనబోయిన ఏడుకొండలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ లో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సామేల్ వినతి

**మోత్కూరు, జూన్ 17 (ప్రజా జ్యోతి):**



మోత్కూర్ లో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ హై కోర్టు రిజిస్ట్రార్ జనరల్ కు బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ మోత్కూర్, ఆత్మకూరు(ఎం), అడ్డగుడూరు, గుండాల మండలాల్లోని ప్రజలు కోర్టు కు వెళ్లాలంటే భువనగిరి, ఆలేరు, రామన్నపేట కోర్టులకు వెళ్లాల్సి వస్తుందని, మోత్కూర్ లో కోర్టు ఏర్పాటు చేస్తే ఇక్కడి ప్రజలకు సౌకర్యం గా ఉంటుందన్నారు. మోత్కూర్, అడ్డగుడూరు, ఆత్మకూరు, గుండాల మండలాలకు సంబంధించి కోర్టుల్లో సుమారు 1600 కేసులు పెండింగ్ లో ఉన్నాయని, 600 కేసులు ఉంటేనే కోర్టు ఏర్పాటు చేస్తారని తెలిపారు. మోత్కూర్ గతం లో సమితి కేంద్రంగా ఉందన్నారు. మోత్కూర్ లో కోర్టు ఏర్పాటు చేస్తే మోత్కూర్, అడ్డగుడూరు, ఆత్మకూరు, గుండాల మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు. త్వరలోనే మోత్కూర్ లో కోర్టు ఏర్పాటు జరుగుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థలో సభ్యులుగా చేరాలి

**మోత్కూరు, జూన్ 17 (ప్రజా జ్యోతి):**

అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరాలని ఆ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నరసింహ రెడ్డి కోరారు. బుధవారం మోత్కూరు తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశమయ్యారు. రాష్ట్ర గవర్నర్ సూచనలతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రతి మండలం నుంచి ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యంగా రెవిన్యూ, మండల పరిషత్, తదితర శాఖల ఉద్యోగులు రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకోవాలని, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఇచ్చిన సూచనల మేరకు స్థానిక తహసిల్దార్ జ్యోతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో గవర్నర్, జిల్లా స్థాయిలో కలెక్టర్, మండల స్థాయిలో తహసిల్దార్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు రెడ్ క్రాస్ లో సభ్యత్వం తీసుకోవడంతో పాటుగా వారి ద్వారా కొంత సభ్యత్వం చేర్పించాలని కోరారు. సభ్యులుగా చేరిన వారు ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో పాల్గొని తమ వంతు సహాయ, సహకారాలు



అందించాలని సూచించారు. తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ద్వారా 300 మందిని సభ్యత్వంగా చేర్పించాలన్న లక్ష్యాన్ని తమకు నిర్దేశించారని, సిబ్బంది సహకరించి స్వచ్ఛందంగా సేవ చేయాలనుకునే వారిని ఇందులో సభ్యులుగా చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ నాయక్, ఆర్ ఐ సుమన్ , రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ ఎస్ ఎన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు

**కోదాడ టౌన్, జూన్ 17 ( ప్రజా జ్యోతి):**



కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నడిగూడెం మాజీ ఎంపీపీ ఆతాకుల జ్యోతి మధుబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్, సబ్బులు, నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. ఆడపిల్లలకు విద్య, ఆరోగ్యం రెండు కళ్లలాంటివని, వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణించగలరని పేర్కొన్నారు. ఆడపిల్ల చదువు ఆ తరానికే దిక్సూచి లాంటిదని, ఎమ్మెల్యే ఆలోచనలకు అనుగుణంగానే ఈ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఉత్తమ్ పద్మావతి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాకుల మధుబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీ సర్క్యులర్ జారీ చేయాలి..

## జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి..

## ప్రైవేటు పాఠశాలలలో ఫీజులో 75 శాతం నుంచి 100 శాతం వరకు రాయితీ ఇవ్వాలి..

**నల్గొండ జూన్ 17,(ప్రజా జ్యోతి ):**



జిల్లాలోని జర్నలిస్టు కుటుంబ సభ్యుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలలో ఫీజులో 75 శాతం నుంచి 100 శాతం వరకు రాయితీకి సంబంధించిన సర్క్యులర్ ను వెంటనే జారీ చేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు ) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి లు అధికారులకు విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీ సర్క్యులర్ జారీ చేయాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీకి సంబంధించిన సర్క్యులర్ కోసం ఈ నెల 5వ తేదీన జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. అయితే సాంకేతిక కారణాలతో సర్క్యులర్ జారీ లో ఆలస్యం జరిగిందని తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభమైన దృష్ట్యా పేద మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉన్న జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఇతర జిల్లాలలో జారీ అయిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకపోవడంతో పాటు అందుకు సంబంధించిన ప్రతులను కూడా అందించడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా తక్షణమే సర్క్యులర్ జారీకి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ. జిల్లా ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి కంచర్ల అంజయ్య,జిల్లా నాయకులు తెలగమల్ల దశరథ, బోగరి రామకృష్ణ,సూరారం ప్రసాద్, రమేష్, ఐబిసి కెమెరామెన్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడిగా అంజయ్య



**ఆలేరు జూన్ 17 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గాజుల అంజయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి వారికి నియమక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపితానికి కృషి చేస్తామన్నారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పారునంది భాస్కర్, గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ గాజుల దశరథ, దీప, మల్లేష్, నర్సింగ్, గణేష్, జియా లక్ తదితరులు పాల్గొన్నారు.

# బులియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు

**కోదాడ టౌన్,జూన్ 17 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని బులియన్ అసోసియేషన్ కార్యాలయం వద్ద కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను సంఘ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ



కార్యక్రమంలో బులియన్ అసోసియేషన్ నాయకులు, వ్యాపారవేత్తలు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రక్తదానం మహాదానం అని పేర్కొంటూ సమాజ సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కందుల కోటేశ్వరావు, తునంకృష్ణ , కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి,డాక్టర్ దశరథ్, నాగిరెడ్డి, రాంబాబు, అసోసియేషన్ సంఘనాయకులు ఈ కార్యక్రమంలో రమేష్ జూ రమేష్, బి శంకర్రావు, ముత్తినేని సైదులు, ఆరే నవీన్ కుమార్ ,సాయి, బి రాజేష్ ,బి నరేష్ , కాశి, లింగయ్య, సంతోష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం మత్తులో పోలీసులపై దాడి: నిందితుడి అరెస్ట్

**హాలియా, జూన్ 17 (ప్రజా జ్యోతి)**



శాంతిభద్రతలను కాపాడే పోలీసులపైనే ఓ వ్యక్తి దాడికి తెగబడిన ఘటన హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది.గృహహింస వేధింపులపై వచ్చిన డయల్ 112' ఫిర్యాదు మేరకు బాధితులను కాపాడటానికి వెళ్లిన పోలీసులపై ఓ నిందితుడు మద్యం మత్తులో దాడికి పాల్పడ్డాడు.వివరాల్లోకి వెళితే హాలియా పట్టణంలోని వీరయ్య నగర్ కు చెందిన తురక రాంబాబు (32) అనే వ్యక్తి మద్యం మత్తులో ఇంట్లో గొడవ చేస్తూ కుటుంబ సభ్యులను వేధింపులకు గురిచేశాడు.బాధితుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీస్ సిబ్బందిని నిందితుడు దుర్భాషలాడుతూ, విధులకు ఆటంకం కలిగించి దాడికి యత్నించాడు.దీంతో శాంతిభద్రతలకు భంగం కలిగించిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని,కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు ఎస్ ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.చట్టాన్ని చేతిలోకి తీసుకుని,రక్షణ కల్పించే పోలీసులపై దాడికి పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఎస్ ఐ హెచ్చరించారు.

# నేడు కె ఎన్ ఎం డిసి లో పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు ఉచిత శిక్షణపై అవగాహన సదస్సు

**మిర్యాలగూడ, జూన్ 17, ( ప్రజాజ్యోతి )**

: మిర్యాలగూడ పట్టణం లోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ నున్న పోలీస్ కానిస్టేబుల్ ఎగ్జామ్స్ కు సంబంధించి ఈ నెల 18 గురువారం ఉదయం 11 గంటలకు కళాశాలలో ఉచిత అవగాహన తరగతులను నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.భీమార్జు నరెడ్డి బుధవారం తెలిపారు .మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన, అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు తరగతులకు హాజరు కావాలని కోరారు . అవగాహనా సదస్సు తర్వాత పోలీస్ కానిస్టేబుల్ పోటీ పరీక్షకు ఉచిత కోచింగ్ తరగతులు నిర్వహింప బడుతాయని, ప్రతీ వారం పరీక్షలు నిర్వహించి పోటీ పరీక్షలో నెగ్గే విధంగాఅభ్యర్థులను తయారు చేస్తామన్నారు ఈ సదవకాశాన్ని అర్హతలున్న అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు.



# సేంద్రియ ఎరువులతో ఆరోగ్యకర సాగు చేపట్టండి..!

## శాస్త్రీయ పద్ధతుల్లో సాగుచేసి అధిక లాభాలు పొందాలి

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

### రైతులకు సబ్సిడీపై జీలుగులు, జనుము విత్తనాల పంపిణీ

**మిర్యాలగూడ, జూన్ 17, ( ప్రజాజ్యోతి ):**

రైతులు సేంద్రియ ఎరువులు వాడి ఆరోగ్యకరమైన సాగు చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. బుధవారం మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్)లో రైతులకు జీలుగులు, జనుము విత్తనాల బస్తాల పంపిణీ కార్యక్రమంలోఎమ్మెల్యే బిఎల్ఆర్ ముఖ్య అతిథిగా రైతులకు విత్తనాల బస్తాలను బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతఇస్తోందన్నారు. భూమి సారాన్ని పెంపొందించేందుకు, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు జీలుగులు, జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులు పంటల సాగు ఎంతోఉపయోగకరమన్నారు.రైతులు వీటి వినియోగం ద్వారా నేలలో సారం పోషకాలు పెంచుకుని దిగుబడులు వృద్ధి చేసుకోవాలన్నారు. విత్తనాలు, ఎరువులు, సాగునీటి సౌకర్యాలు ఇతర వ్యవసాయ అవసరాలను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేసి అధిక లాభాలు పొందాలని కోరారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మిర్యాలగూడ వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.జగదీష్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారిఎం.ఋష్యేంద్రమణి మాట్లాడుతూ 50 శాతం సబ్సిడీపై వంద క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు బంటు శ్రీనివాస్,ఆత్మ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, పొదిల శీను, బసవయ్య గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్లు పల్నాటి జానకి రెడ్డి, సిగపట్ల నాగయ్య , పోలగాని వెంకటేష్ గౌడ్, బంటు వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, బుచ్చిరెడ్డి, ఫర్టిలైజర్ డీలర్ అధ్యక్షుడు తెడ్ల జవహర్ బాబు,వాసు, కరుణాకర్ రెడ్డి,కటికం జనార్దన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు రమేష్, నాగయ్య, గోపి, ఆఫ్రిన్, పార్వతి తదితరులున్నారు.





# నడిగూడెం తహసిల్దారు మంగ బాధ్యతలు స్వీకరణ.



**నడిగూడెం, జూన్ 17, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండలం నూతన తహసిల్దార్ గా లావూరి మంగ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మఠంపల్లి మండలంలో తహసిల్దారుగా పనిచేస్తూ నడిగూడెం మండలానికి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా నూతన తహసిల్దారు కు రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# నడిగూడెంలో ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు.

**నడిగూడెం ,జూన్ 17 ,ప్రజా జ్యోతి:**

అభివృద్ధి ప్రదాత కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారి జన్మదిన వేడుకలను నడిగూడెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ ల ఫోరం మండల కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులతో కలిసి కేక్ కట్ చేసారు. అనంతరం మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు దున్నా శ్రీనివాస్, గోసుల రాజేష్, దాట్ల నాగేశ్వరరావు,వేల్పుల సోమయ్య, అట్టూరి పుష్పవతి నాగేందర్ రెడ్డి, పాటిబండ్ల రుక్మిణి వెంకటేశ్వరరావు, విమలపంగు సరోజినీ రంగయ్య కేశ గాని సరిత లక్ష్మణ్, సిర్రా రమ్య నాగేందర్,కంభంపాటి సరిత చైతన్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నలిని వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,మొక్క బిక్షపతి,పగడాల ప్రభాకర్ రెడ్డి,శెట్టి సతీష్, పాతకోట్ల నాగేశ్వరరావు,ఎలుగూరి నాగరాజు,నలమాద వీరబాబు,కటికల పుల్లయ్య,గుండు విజయరామారావు,కత్తి విజయ్,నాగవరపు రాము, కాసాని గోపీనాథ్,షేక్ రియాజ్,కుక్కడప్పు భార్గవ్, షేక్ మౌలానా, పాతకోట్ల రాము,బాణాల సతీష్ కుమార్, దున్న రాజు,శ్రీరాముల శ్రీనివాస్ లంజపల్లి వీరబాబు,రేపాకుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల నాగరాజు సాయిబాబా ఆలయంలో ఆలయ పూజారి రాజశేఖర్ శర్మతో ప్రత్యేక పూజలు చేయించారు.



# నూతన గృహప్రవేశ మహోత్సవం

**పెన్ పహాడ్, జూన్ 17( ప్రజా జ్యోతి):**

మండలపరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన అంకం విజయలక్ష్మి వెంకన్న,షేక్ రంజాన్ బి జానీ బాబుల నూతన గృహప్రవేశ మహోత్సవానికి ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూముల సురేష్ రావు ముఖ్య అతిథులకు పాల్గొని ప్రారంభించారు. గ్రామంలోకి వచ్చిన ముఖ్య నేతలకు స్థానిక నాయకులు మహిళలు, యువకులు కోలాట నృత్యాలు,డీజే ఊరమాస్ పాటలతో ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథులు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి,నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎడవెల్లి సంజీవరెడ్డి ఫౌండేషన్ అధినేత అఖిల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మేకపోతుల చిన్న లింగయ్య, ఉప సర్పంచ్ గంగారపు సురేష్‌తో పాటు ఫౌండేషన్ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు



# లింగంవారిగూడెం లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 17, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం లింగం వారి గూడెం గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇంటిని గ్రామ సర్పంచ్ కత్తుల జ్యోతి వాసు బాబు ప్రారంభించారు. కత్తుల సౌజన్య భాను ప్రకాష్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పల్లె లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కత్తుల లక్ష్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల అశోక్ కుమార్ వార్డు సభ్యులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# మూతపడిన తేర్యాల పాఠశాలకు మళ్లీ జీవం

## డీఈఓ బొల్లారం బిక్షపతి చేతుల మీదుగా ప్రారంభం

**ఆలేరు, జూన్ 17(ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని తేర్యాల గ్రామంలో విద్యార్థుల కొరత కారణంగా మూతపడిన ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) శ్రీ బొల్లారం బిక్షపతి బుధవారం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు సేవలందిస్తున్నారని, గ్రామంలోని విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరి నాణ్యమైన విద్యను అభ్యసించి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మంత్రి లతా స్వామి మాట్లాడుతూ



గ్రామంలోని విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని, పాఠశాల నిర్వహణకు మరో ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలని డీఈఓను కోరారు. దీనికి స్పందించిన డీఈఓ



పాఠశాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం డీఈఓ మండలంలోని వర్టూరు ప్రాథమిక పాఠశాల, చందేపల్లి అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్, మూటకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యా కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోర బాలగంగాధర్ రెడ్డి, ఉపసర్పంచ్ బాజ మోహన్, పాఠశాల ఉపాధ్యాయిని మణెమ్మ, సీఆర్పీ సత్తిరెడ్డి, నరేందర్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాలకవీడు మండలం కల్మేట్ తండాలో ఉచిత వైద్య శిబిరం

**పాలకవీడు, జూన్ 17(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలంలోని కల్మేట్ తండాలోబుధవారం రోజు నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. పున్న నాగిని నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధులపై పరీక్షలు చేశారు. గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య సలహాలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డా. పున్న నాగిని మాట్లాడుతూ, ప్రజలు తమ ఆరోగ్యంపై



ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని సూచించారు. అలాగే గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా తల్లి, శిశు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.

ఈ వైద్య శిబిరంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్ సూపర్ వైజర్ లు ధనమ్మ, వెంకటేశ్వర్లు, ఏం ఎల్ హెచ్ పి లు రచన, విద్య, అంజలి,వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ సర్పంచ్ చరణ్, పాఠశాల ఉపాధ్యాయులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు తమ గ్రామంలోనే వైద్య సేవలు అందించిన నేరేడుచర్ల పీహెచ్సీ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గురువారం నుంచి యూరియా యాప్ ప్రారంభం

**పాలకవీడు, జూన్ 17(ప్రజా జ్యోతి ):**

పాలకీడు మండల రైతులు గురువారం,తేదీ 18-06-2026 ఉదయం 10 గంటల నుంచి యూరియా బుకింగ్ యాప్ ని సూర్యాపేట జిల్లాలో మొదలు పెట్టడం జరుగుతుందని, రైతు సోదరులందరూ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియాని బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. యూరియా బుక్ చేసుకోవడానికి ఈ క్రింది సూచనలు పాటించగలరు. 1. యూరియా బుక్ చేసుకోవడం కొరకు ముందుగా మీ యొక్క ఫోన్లో ఉన్నటువంటి యాప్ ని అప్డేట్ చేసుకోగలరు, తర్వాత మీ ఫోన్ నెంబర్ ని పట్టా బుక్కు నెంబర్ కి లింక్ అయిందో



లేదో సరి చూసుకోగలరు 2. ఆ తర్వాత మీ యొక్క సాగు విస్తరణని ధృవీకరించగలరు 3. ఆ తర్వాత బుకింగ్ లోకి వెళ్లి యూరియాని,విడు దలవారీగా బుకింగ్ చేసుకోగలరు మీకు ఎటువంటి సమస్యలు ఉన్న మీ సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి ని సంప్రదించాలని సూచించారు.

యూరియా బుక్ చేసుకున్న రైతులు తప్పకుండా1. పట్టా బుక్కు జిరాక్స్2. .ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని బుకింగ్ చేసుకున్న షాప్/సొసైటీకి కు వెళ్లి యూరియాని తీసుకోవాలని,ప్రతి రైతు కూడా తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలా చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా ఇవ్వడం జరుగుతుంది, రైతు సోదరులు సహకరించాలని తెలిపారు.

## గంటల వారి ఉపాధ్యాయుల నియామకానికి నోటిఫికేషన్

నాంపల్లి, జూన్,17(ప్రజా జ్యోతి):పి.ఎం. తెలంగాణ మోడల్ స్కూల్ నాంపల్లి మండలం పెద్దాపురం నందు గంటల వారీ ఉపాధ్యాయుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పిజిటి తెలుగు, హిందీ సబ్జెక్టులకు బోధించుటకు గాను అవసరమైన విద్యార్హతలు మరియు అనుభవం కలిగిన అభ్యర్థులు జూన్ 20 న ఉదయం 10 గంటలకు మోడల్ స్కూల్, పెద్దాపురం, నందు నిర్వహించబడే డెమో మరియు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలని వెల్లడించారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలన్నారు. అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్వేరోస్ గ్రామ కమిటీ ఎన్నిక




**మోతె, జూన్17( ప్రజా జ్యోతి ):**

మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో స్వేరోస్ గ్రామ నూతన కమిటీని స్వేరోస్ నెట్వర్క్ సూర్యాపేట జిల్లా కోశాధికారి జిల్లపల్లి శివకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడుగా నవిలే నరేష్, ప్రధాన కార్యదర్శిగా నవిలే నరేష్,ఉపాధ్యక్షులుగా పవన్ కళ్యాణ్, కోశాధికారిగా సైదులు, సోషల్ మీడియా ఇన్చార్జిగా మధు, విగ్నేష్, జాయింట్ సెక్రటరీగా రవి, అడ్వైజర్ గా గణేష్, కమిటీ సభ్యులుగా నరేష్, వీరబాబు, వినయ్, గణేష్, వినయ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లపల్లి శివకృష్ణ మాట్లాడుతూ. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలోచనలో నుంచి పుట్టిన స్వేరోస్ నెట్వర్క్ అక్షరం, ఆర్థికం,ఆరోగ్యం అనే నినాదంతో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. స్వేరోస్ చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య ఆదేశానుసారం మేరకు కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన స్వేరోస్ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఎన్నికైన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వేరో సిద్ధాంతాలను పాటిస్తూ నెట్వర్క్ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. స్వేరోస్ సిద్ధాంతాలో అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ మోతె మండల నాయకులు మేకల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవలమ్మ నాగారం చెరువును కాపాడండి

**చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఈఈకి మత్స్యకారుల వినతి**

**చౌటుప్పల్,జూన్ 17 ( ప్రజా జ్యోతి )**



దేవలమ్మ నాగారం చెరువులో జరుగుతున్న ఆక్రమణలను అడ్డుకుని జలవనరులను పరిరక్షించాలని దేవలమ్మ నాగారం మత్స్య కార్మిక సహకార సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు బుధవారం చౌటుప్పల్లో ఇరిగేషన్ ఈఈకి వినతిపత్రం అందజేశారు. చెరువు లో మట్టి పోసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, దీంతో చెరువు విస్తీర్ణం తగ్గడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాల జీవనోపాధికి ముప్పు వాటిల్లుతోందన్నారు. అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణలను తొలగించి చెరువు భూములను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెనమోని రామకృష్ణ, గట్టు లింగస్వామి, కానుగు జంగయ్య, కానుగు సత్తయ్య, కానుగు యాదయ్య, గట్టు పెద్దలింగస్వామి, గట్టు నాగేశ్వరరావు, జెనమోని గణేష్, గట్టు వీరేష్, చింతల పరమేష్, గట్టు శంకర్, గట్టు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్వాడీలో చేర్పించాలి

**-మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు**



**హుజూర్ నగర్ జూన్ 17 (ప్రజా జ్యోతి)**

మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్వాడీలో చేర్పించాలనీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు కోరారు. బుధవారం పట్టణంలోని అంగన్వాడీ 5 కేంద్రం నందు సూపర్వైజర్ ఎస్ నిర్మల అధ్యక్షతన అంగన్వాడీ టీచర్స్ ఆకుల రజని రేణుక ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి యూనిఫాం పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మంచి ఆటపాటలతో కూడిన విద్య అందుతుందని అన్నారు. కార్యక్రమంలొ స్థానిక కౌన్సిలర్స్ చిట్టిపోతుల భద్రమ్మ బెల్లంకొండ సంధ్య అమర్ దగ్గుపాటి కవితా బాబురావు నల్లగొండ సుజాత చంటి సామాజిక కార్యకర్త ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల నూతన గుడి నిర్మాణానికి శంకుస్థాపన

**వలిగొండ జూన్ 17(ప్రజాజ్యోతి న్యూస్):**

వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామం మధిర గోలిగూడెంలో సీతారామచంద్రస్వామి దేవాలయం నూతన గుడి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వేదమూర్తి చంద్రశేఖర్ శాస్త్రి ఆధ్వర్యంలో గణపతి హోమం, శంకు చక్రధారణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించగా, గ్రామ ప్రముఖులు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల అనూష, మాజీ సర్పంచులు కొమ్మిడి లక్ష్మారెడ్డి జక్క వెంకట్ రెడ్డి, వార్డు మెంబర్లు పిన్నింటి ఉమారాణి, కంచి శ్రీధర్ ఆలయ కమిటీ అధ్యక్షులు మన్నెం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు కొంతం రాంరెడ్డి, సెక్రటరీ బలుగురి మహేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ కంచి యాదయ్య, పడమటి బు,చ్చిరెడ్డి, చిలుకూరు మల్లారెడ్డి కాసర్ల నరసింహారెడ్డి ఫైళ్ళ నర్సిరెడ్డి కొంతం తిరుమల్ రెడ్డి, కొలను వెంకటరెడ్డి, మన్నెం జోగిరెడ్డి పులిగిల్ల గ్రామ వార్డు మెంబర్లు గోలిగుడెం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ఏ సంక్షేమ పథకం అమలు కావడం లేదు

**రాష్ట్రమంతా కేసీఆరే మళ్ళీ కావాలని కోరుకుంటున్నారు**


**నిధులు రాక.. పనులు కాక కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులే ఏడుస్తున్నారు**

**– మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి**

**మిర్యాలగూడ, జూన్ 17,( ప్రజాజ్యోతి ):**



రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, నిధులు రాక పనులు కాక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులే ఏడుస్తున్నారని, మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా రావాలని వేస్ట్ అంతా కోరుకుంటుందని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారంమిర్యాలగూడ పట్టణంలోని టిఎన్ఆర్ గార్డెన్ లో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కెసిఆర్ లేని లోటును రాష్ట్ర ప్రజలు స్పష్టంగా గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. మోడీ చంద్రబాబు కలయికతో వచ్చిన హైబ్రిడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందన్నారు. సంక్షేమ పథకాలు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. పోలీసులతో కాంగ్రెస్ సర్కార్ చట్ట వ్యతిరేక పనులు చేయిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పెట్టిన అక్రమ కేసులు నిలబడమన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే అన్ని కేసులు ఎత్తివేస్తామన్నారు. ప్రతిపక్షాలను,బిఆర్ఎస్ కార్యకర్తలను అణచివేయాలని చూడటం కాంగ్రెస్ మూర్ఖత్వం అన్నారు. స్థానికులకు ఉపాధి కోసం, రాష్ట్రంలో మిగులు విద్యుత్తును సాధించేందుకు కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా తెచ్చిన యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు ను ప్రైవేటీ కరించేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుందన్నారు. పవర్ ప్లాంట్ ప్రైవేట్ ఈకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. భూములు నష్టపోయిన కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఉద్యోగం వచ్చేవరకు బిఆర్ఎస్ పోరాడుతుందన్నారు. కెసిఆర్ హయాములో అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేశామని, నల్లగొండ జిల్లా అభివృద్ధి కోసం మంత్రిగా పదేళ్లు నిరంతరం తాను పనిచేశానని అన్నారు. కానీ ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి కొరవడిందన్నారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బడుగుల లింగయ్య యాదవులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ ను, బిఆర్ఎస్ నాయకులను గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ సమావేశానికి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. సమావేశం తో బి ఆర్ ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్తేజం కనిపించింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, కుందూరు వీర కోటిరెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, హాథిరాం, ఎండి షోయబ్, మోసిన్ అలీ తదితరులు పాల్గొన్నారు.






# సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యర్థాల నిర్వహణ చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 17 (ప్రజాజ్యోతి):పట్టణాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత పటిష్టం చేసి, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.పట్టణ పారిశుద్ధ్యం , వ్యర్థాల నిర్వహణలో ఎలాంటి అలసత్వం సహించబోమని స్పష్టం చేశారు.బుధవారం కలెక్టరేట్ లో జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో ఎండ్-టు-ఎండ్ వ్యర్థాల సేకరణ, శానిటేషన్ ప్లాన్ అమలుపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మున్సిపాలిటీ వద్ద శానిటేషన్ ప్లాన్‌కు సంబంధించిన సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, రీసైక్లింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

సూర్యాపేట మున్సిపాలిటీలో ప్రస్తుతం చెత్త సేకరణ విధానాన్ని సుప్రీంకోర్టు నిబంధనలకు అనుగుణంగా నాలుగు విభాగాలుగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.గతంలో పొడి, తడి చెత్తను మాత్రమే వేరు చేసేవారని, ప్రస్తుతం కొత్త మార్గదర్శకాల ప్రకారం పొడి చెత్త, తడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, స్పెషల్ కేర్ వ్యర్థాలు వేర్వేరుగా సేకరిస్తున్నట్లు తెలిపారు.చెత్త వర్గీకరణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు వార్డు సభలను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం సూర్యాపేటలో సుమారు 80 శాతం మేర చెత్తను వర్గీకరించి విజయవంతంగా సేకరిస్తున్నట్లు అధికారులు సమావేశంలో వివరించారు.ప్రతి వార్డులో చెత్త సేకరణ వాహనాలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.పొడి, తడి చెత్త కలవకుండా వాహనాల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పట్టణంలో సేకరించిన వ్యర్థాల ప్రాసెసింగ్ కోసం రెండు డంపింగ్ యార్డులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల నుంచి సేకరించిన వ్యర్థాలను జమ్మిగడ్డ యార్డుకు తరలించి అక్కడ ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ షెడ్డులో రీసైక్లింగ్ ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు.తడి చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారు చేస్తున్నట్లు తెలిపారు.పొడి వ్యర్థాల్లోని గాజు సీసాలు, ప్లాస్టిక్ వంటి స్క్రాప్ పదార్థాలను వేరు చేసి తరలించే బాధ్యతను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించినట్లు అధికారులు వివరించారు. ఈ విధానంతో సూర్యాపేట మున్సిపాలిటీకి సంవత్సరానికి సుమారు రూ.7 లక్షల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు.ప్రతి డంప్‌యార్డ్‌కు ప్రత్యేక ఇన్‌ఛార్జ్ అధికారిని నియమించాలని, సేకరించిన ప్రతి వ్యర్థం రీసైక్లింగ్ లేదా శాస్త్రీయ డిస్పోజల్‌కు చేరేలా పూర్తి వ్యవస్థ రూపొందించాలని ఆదేశించారు.తడి చెత్త,



కూరగాయల వ్యర్థాల శాశ్వత పరిష్కారానికి బయో మిథనేషన్ ప్లాంట్లు అత్యంత ఉపయోగకరమని తెలిపారు. వీటి ద్వారా ఉత్పత్తి అయ్యే గ్యాస్‌ను వంట అవసరాలకు, వైకుంఠ ధామాల్లోని ఇన్సినరేటర్ల నిర్వహణకు వినియోగించవచ్చని సూచించారు.సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీల్లో మార్కెట్ ప్రాంతాల సమీపంలో బయో మిథనేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ప్రస్తుతం రోజుకు సుమారు ఒక టన్ను వరకు ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించి పూర్తిస్థాయిలో ప్రాసెస్ చేస్తున్నట్లు సమావేశంలో వెల్లడించారు.ఈ ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగానికి సిమెంట్ ఫ్యాక్టరీలు, పవర్ ప్లాంట్లతో ఒప్పందాలు కుదుర్చుకోవాలని సూచించారు.ప్లాస్టిక్ వ్యర్థాలను సిమెంట్ భట్టీలలో ప్రత్యామ్నాయ ఇంధనంగా వినియోగించడంతో పాటు తారు రోడ్ల నిర్మాణంలో మిశ్రమంగా ఉపయోగించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు.రవాణా ఖర్చులు తగ్గించే దిశగా సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీలు సంయుక్తంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకునేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో స్వర్ణ కంచి జ్యువెలరీ అండ్ టెక్స్ టైల్స్ ప్రారంభం





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 17 (ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్ణ కంచి జ్యువెలరీ అండ్ టెక్స్ టైల్స్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి ముఖ్య అతిథులుగా హాజరై స్వర్ణ కంచి జ్యువెలరీ అండ్ టెక్స్ టైల్స్ షాపింగ్ మాల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి షోరూం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం షోరూంలోని వివిధ విభాగాలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, నాయకులు ఆలేటి మాణిక్యం, బైరు దుర్గయ్య, షాపింగ్ మాల్ మేనేజ్మెంట్, డైరెక్టర్ విపుల్ గోయల్, మేనేజర్ వినయ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నాగార్జునసాగర్ జూన్ 17 ప్రజాజ్యోతి

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దాల భాను కుటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి,బుధవారం నాగార్జున సాగర్ పైలాన్ కాలనీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దాల భాను,తండ్రి మద్దాల విద్యాసాగర్ ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకూన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే,తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు,అనంతరం విద్యాసాగర్ చిత్రపటానికి



పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు,మద్దాల భాను మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారిని ఓదార్చారు.ఈ సందర్భంగా తన వంతుగా 25,000 వేల రూపాయలు నగదు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు,విద్యాసాగర్ ఆత్మకు శాంతి చేకూరాలని,ఆయన కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు,

# రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి

## నేటి నుంచి యూరియా బుకింగ్ యాప్ అమలు

## నమోదు చేసుకున్న రైతులకే

## యూరియా సరఫరా

## వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్

**గరిడేపల్లి,జూన్ 17(ప్రజా జ్యోతి):**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ఎరువుల పంపిణీ చేపట్టేందుకు ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్ తెలిపారు.జూన్ 18న ఉదయం 10 గంటల నుంచి సూర్యాపేట జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ అమల్లోకి రానుందని ఆయన వెల్లడించారు.ఈ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన యూరియాను ముందుగానే బుక్ చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. యూరియా పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని ఉండాలని స్పష్టం చేశారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే యూరియా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. యూరియా బుక్ చేసుకునే ముందు రైతులు తమ మొబైల్ నంబర్ పట్టాదారు పాస్‌బుక్‌కు అనుసంధానం అయి ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు అలాగే సాగు విస్తీర్ణ వివరాలను ధృవీకరించుకుని,విడుదల వారీగా యాప్‌లో యూరియాను బుక్ చేసుకోవచ్చున్నారు.యూరియా బుకింగ్ అనంతరం రైతులు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో సంబంధిత ఎరువుల దుకాణం లేదా సహకార సంఘానికి వెళ్లి యూరియాను పొందవచ్చని తెలిపారు.యాప్ వినియోగంలో లేదా బుకింగ్ ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఎదురైతే తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు.రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసి ప్రభుత్వ నూతన విధానానికి సహకరించాలని ప్రీతమ్ కుమార్ కోరారు.



# నేటి నుండి యూరియా యాప్ బుకింగ్




**ఏఓ అనిల్ కుమార్**

**పెన్ పహాడ్, జూన్ 17 (ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని అనంతారం పిఎసిఎస్ కార్యాలయంలో రైతులకు గురువారం ఉదయం పదిగంటల నుండి యూరియా బుకింగ్ యాప్ అందుబాటులోకి రానుందని మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్న రైతులకు మాత్రమే ప్రాధాన్యతపై యూరియా పంపిణీ చేయబడుతుందని ఆయన స్పష్టం చేశారు. రైతులు ముందుగా తమ మొబైల్ యాప్‌ను అప్‌డేట్ చేసుకుని, ఫోన్ నెంబర్ పట్టా బుక్కుకు లింక్ అయిందో లేదో సరిచూసుకోవాలని, ఆపై సాగు విస్తీర్ణాన్ని ధృవీకరించి విడతల వారీగా బుకింగ్ చేసుకోవాలని సూచించారు. యాప్‌లో బుకింగ్ పూర్తయిన తర్వాత పట్టా బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో సంబంధిత సొసైటీ లేదా షాపునకు వెళ్లి యూరియా పొందవచ్చని, ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఏఈఓను సంప్రదించాలని ఆయన కోరారు.

# అమ్మమాట - అంగన్వాడి బాట: తిరుమలగిరిలో గడప గడపకూ సర్పంచ్ ప్రచారం

దేవరకొండ, పి.ఏ. పల్లి మండలం ,జున్ 18 (ప్రజా జ్యోతి): పి.ఏ. పల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామ పంచాయతీలో అమ్మమాట - అంగన్వాడి బాట కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్రామ పంచాయతీ సర్పంచ్ బెల్లి కృష్ణమ్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల చేరికల



కోసం ప్రత్యేక ప్రచారం నిర్వహించారు.గడప గడపకూ సర్పంచ్, అంగన్‌వాడీ సిబ్బంది సర్పంచ్ బెల్లి కృష్ణమ్మ ఆంజనేయులు గ్రామాల్లోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లారు.అంగన్‌వాడీ టీచర్లు ా. విజయలక్ష్మి, ూ. తేజవతి మరియు ఆయమ్మ ధనమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.3 సంవత్సరాలు నిండిన పిల్లల తల్లిదండ్రులను కలిసి అంగన్‌వాడీ కేంద్ర ప్రాధాన్యతను వివరించారు.ముఖ్యమైన పిలుపు మీ ఇంట్లో 3 సంవత్సరాలు నిండిన పిల్లలు ఉన్నారా? అయితే వారి ఉజ్వల భవిష్యత్తుకు ఇప్పుడే పునాది వేయండి" అని సర్పంచ్‌బు పిలుపునిచ్చారు.ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలని కోరారు.అంగన్‌వాడీల్లో లభించే పౌష్టికాహారం, ఆటపాటలతో కూడిన చక్కటి విద్యాభ్యాసం గురించి అవగాహన కల్పించారు. గ్రామస్తుల హర్షం చిన్నారుల భవిష్యత్తు కోసం సర్పంచ్ మరియు అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి చేస్తున్న ఈ మంచి ప్రయత్నంపై గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి జన్మదిన వేడుకలు

**నాగార్జునసాగర్ జూన్ 17 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ లో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్,పాండురంగారెడ్డి పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.బుధవారం విజయ విహార్ అతిథి గృహంలో నెల్లికలు మాజీ సర్పంచ్ పమ్మి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజల సంక్షేమానికి బుసిరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆయన అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా



పలువురు కొనియాడారు,ఈ వేడుకలలో మాజీ వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రమేష్, ఎనిమిదవ వార్డు నాయకులు సైదులు, కోదండరావు,మంద శాంతి, ఉద్యమకారులు చంద్రమౌళి నాయక్,మన్సూర్,యువకులు,స్థానిక ముఖ్యాతిథులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పద్మావతి పుట్టినరోజు వేడుకలు.....

**మోతె జూన్ 17 ( ప్రజా జ్యోతి ):**

మండల వ్యాప్తంగా కోదాడ శాసనసభ్యులు శ్రీమతి నల్ల మాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి 59 వ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయా గ్రామాల సర్పంచ్ లు కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణి చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లొ పేదల కోసం నిరంతరం తపించి ప్రజల సంక్షేమమే లక్ష్యం గా పనిచేస్తున్న పద్మావతి పుట్టినరోజు జరుపుకోవడం నియోజకవర్గం ప్రజల అదృష్టం గా భావిస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమం లొ కిసాన్ సెల్ కోఆర్డినేటర్ యం మధుసూదన్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న సామ రామ్ రెడ్డి వీరా రెడ్డి నారాయణ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచ్ లు బొర్ర వెంకటేష్ లింగయ్య మద్ది మంజుల భాస్కర్ రెడ్డి అరుణ కిషన్ రావు చంద్రకళ లక్ష్మా రెడ్డి నాగమణి వీరాస్వామి యల్లయ్య చిరంజీవి కాటం రాజు తదితరులు పాల్గొన్నారు



# ప్రతి ఉపాధి కూలీ ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి: సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

ప్రతి ఉపాధి హామీ కూలీ తప్పనిసరిగా ఈ-కేవైసీ (వ-ఖ్జ) పూర్తి చేయించుకోవాలని రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కోరారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం నిర్వహించిన ఉపాధి కూలీల ఈ-కేవైసీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.రత్నాపూర్ గ్రామంలో 601 జాబ్ కార్డులు ఉండగా, 992 మంది కూలీలు నమోదయ్యారని తెలిపారు. ప్రస్తుతం 445 జాబ్ కార్డుల్లో కూలీలు యాక్టివ్‌గా ఉన్నారని, ఇటీవల 38 మందికి కొత్తగా జాబ్ కార్డులు మంజూరయ్యాయని చెప్పారు.గ్రామంలో 97 మంది ఇందిరమ్మ గృహాల నిర్మాణం చేపడుతున్నారని పేర్కొన్న ఆమె, గృహ నిర్మాణ లబ్ధిదారులందరూ 90 రోజుల పాటు ఉపాధి హామీ పథకంలో ఎన్ఎంఎంఎస్ మస్టర్లు నమోదు చేసుకుంటే రూ.27,600 వారి ఖాతాల్లో జమ అవుతాయని వివరించారు. 2025--26 సంవత్సరంలో 62 మంది కూలీలు 100 రోజుల ఉపాధిని పూర్తి చేసినట్లు తెలిపారు.కొత్తగా జాబ్ కార్డులు అవసరమైన వారు ఆధార్ కార్డు, ఎస్‌బీఐ/యూనియన్ బ్యాంక్ లేదా పోస్టల్ బ్యాంక్ ఖాతా వివరాలు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, దరఖాస్తు ఫారంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఎన్ఎంఎంఎస్ మస్టర్ల నమోదును సర్పంచ్ పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధి ఇన్‌చార్జి ఏపీఓ వరివోల్ల మౌనిక, టెక్నికల్ అసిస్టెంట్లు మల్కా అఖిల, కార్యదర్శి గంగుల సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలకు హాజరై ఇళ్లను ప్రారంభించి,చీర కానుకగా ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు

జగిత్యాల మండల అంతర్గాం గ్రామానికి చెందిన సిందూజ రమేష్, వడ్డెర కాలనీ గ్రామానికి చెందిన మల్లేశ్వరి లింగన్న,రాయల్ మండల భూపతి పూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి లావణ్య జగన్,అమరకొండ దివ్య కె,శే.నరేష్,రామజీపేట గ్రామానికి చెందిన పోతు జమున శ్రవణ్ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి,సారంగాపూర్ మండల లచ్చక్క-పేట్ గ్రామంలో లక్ష్యాల శంకర్ భాగ్య లక్ష్మి గార ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి సారంగాపూర్ మండల రెచపల్లి గ్రామానికి చెందిన ముఖ్యోసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్